# హాస్యానందం

తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

సంపూర్ణ హాస్య మాస పత్రిక

మే-2020 ₹20/-

తలిశెట్టి రామారావు జయంతి
మే.20-తెలుగు కార్టూనిస్ట్ల దినోత్సవం

ప్రత్యేక సంచిక

కామిక్ స్పెషల్

కార్టూన్ పోటీల ఫలితాలు



గోతెలుగు.కామ్
సాహిత్యఘని

ఎంత చదివినా తరగని, మరవలేని కథలు
కడుపుబ్బ నవ్వించే కార్టూన్లు
ఎన్నో శీర్షికలు
మరెన్నో సమీక్షలు
ఎప్పుడైనా, ఎక్కడైనా

www.gotelugu.com

మీ హాస్యానందం
సంపూర్ణ హాస్య మాస పత్రిక

ఆన్‌లైన్‌లో గోతెలుగులో చదువుకోవచ్చు..!

రచయితలు తమ రచనలను స్వయంగా అప్‌లోడ్ చేసుకోవచ్చు ఇప్పుడే...

అప్లోడ్ చేయండి

రచయితలు, కార్టూనిస్టులు వారి రచన / కార్టూన్లను అప్లోడ్ చేసుకోవచ్చు.

Upload

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

సంపాదకులు: రాము.పి

మే-2020 ✦ 18వ సంవత్సరం ✦ 191 వ సంచిక

*Publisher& Editor-* Ramu.P

*Full Pillar-* Bnim

*Well Wishers:*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku
T.Chandra Sekhar

*D.T.P*
P. Ramalakshmi, 9440304993

*Perpetuals*
A.Dayakar, Ramakrishna,
Lepakshi, Bannu, Krishna
Bachi,Nagisetty, Nagraj, Venkat




ముఖచిత్రం: ధన్యబాలకృష్ణ

సంవత్సర చందా
రూ.300/-

2 సంవత్సరాల చందా
రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

Editorial Office: **HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**

Hyderabad & Secunderabad Distributors:
**Charminar News Agencies,**
1-6-176/1, M.G.Road,
**Secunderabad**, Ph:8179627830
**Hyderabad.** Ph:8919181332


**ఓ చక్కటి చిరునవ్వే**
**ప్రతి ఇంటా అందమైన ఉషోదయం!**

## హాయ్...హాయిగా...

**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... సన్నిహితులకు**
**తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవ**
**శుభాకాంక్షలు!**

తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం, మే, 20 సందర్భంగా ఈ సంచిక పూర్తిగా కామిక్‌లతో రూపొందించడం జరిగింది. ఈ సంచిక కోసం తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి, ఫుల్‌పేజీ కార్టూన్‌లు పంపించిన కార్టూనిస్ట్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రస్తుతం ఉన్న 'లాక్‌డౌన్' పరిస్థితి సద్దుమణిగి, సాధారణ పరిస్థితులు నెలకొని, రవాణాసౌకర్యాలు పునరుద్ధరింపబడ్డాక- ఏప్రిల్, మే హాస్యానందం సంచికలు చందాదారులకు పంపబడతాయి. అప్పటిదాక పత్రికని www.gotelugu.com, www.chamatkaram.com వెబ్‌సైట్లలో చదివి ఆనందించండి! అలాగే మే, 20న జరిగే తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ సభ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వాయిదా పడింది.

సభ ఎప్పుడు నిర్వహించేది వివరాలు పత్రికాముఖంగా తరువాత తెలియజేస్తాం! త్వరలో ఈ 'కరోనా' మన దేశంలో నిర్మూలింపబడి... అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ...



Ramu.P

మీ సలహాలు, సూచనలు
పత్రిక మనుగడకు సోపానాలు.
మీ అభిప్రాయాలు కింది
మెయిల్‌కు పంపండి
hasyanandam.mag@gmail.com

*Smile in every page Satisfaction in every smile*

# ఏ పేజీలో ఏమున్నాయి...



| | |
|---|---|
| తెలుగుకార్టూనిస్టుల దినోత్సవం-2020 సందర్భంగా నిర్వహించిన కార్టూన్ పోటీల్లో గెలుపొందిన విజేతలు | -6 |
| హాస్యానందం, బాపూరమణ అకాడమీ నిర్వహించిన కార్టూన్‌పోటీల్లో బహుమతులు పొందిన కార్టూన్లు | - 7 నుండి 20 |

| | | |
|---|---|---|
| శంకర్‌గారి రేఖాశీస్సులు | -శంకర్‌రానారాయణ | -5 |
| మనవారు | -తలిశెట్టిరామారావు | -21 |
| సొగసు చూడతరమా | -బాపు | -22 |
| దోబూచి | -బాలి | -23 |
| మున్ముందు | -చంద్ర | -24 |
| అందం | -సత్యమూర్తి | -25 |
| తిక్కరో నా రాజు | -జయదేవ్ | -26 |
| లోగుట్టు | -రామకృష్ణ | -27 |
| అతి తెలివి | -రాజు | -28 |
| ది సూపర్ మాన్ | -సుభాని | -29 |
| అనుమానాలు | -రాగతి పండరి | -30 |
| పుల్ల-దూది | -సరసి | -31 |
| లాక్‌డౌన్ | -బాచి | -32 |
| ఓపెన్ సీక్రెట్ | -శేఖర్ | -33 |
| బావగారూ బాత్‌రూమూ | -శర్మ | -34 |
| పాపం బుజ్జిపిట్ట | -కృష్ణ | -35 |
| మూగ కోరికలు | -కామేష్ | -36 |
| తాడి తన్నేవాడికి | -లేపాక్షి | -37 |
| అష్టవిధ నవనాయికలు | -భ్నిం | -38 |
| దానకర్ణులూ జిందాబాద్ | -నాగిశెట్టి | -40 |
| పదహారేళ్ళ వయసు | -రామ్‌శేషు | -41 |
| దెయ్యం కోరిక | -బన్ను | -42 |
| కిటుకు | -నాగ్రాజ్ | -43 |
| లిఫ్ట్ | -ప్రభాకర్ | -44 |
| అచ్చేఁ దిన్ | -చక్రవర్తి | -45 |
| పెళ్ళి చూపులు | -అర్జున్ | -46 |
| ఓ సెల్ఫీ స్టోరీ | -ఓనావ, కుంచెమురళి | -47 |
| నిజం! | -సాయికృష్ణ | -48 |
| అర్ధరాత్రి అలజడి | -శ్రీ అక్కెర | -49 |
| వీడింతే! | -వినోద్ | -50 |
| భూలోకంలో యమలోకం | -మోహన్‌కుమార్ | -51 |
| భూమి కోరిక | -వడ్డేపల్లి వెంకటేష్ | -52 |
| ఖళ్ | -వర్చస్వీ | -53 |
| తనదాక వస్తే | -హరగోపాల్ | -54 |
| ప్రజ్ఞ | -ప్రసాద్ కాజ | -55 |
| కరోన చేసిన పెళ్ళి | -టి.ఆర్.బాబు | -56 |
| వాన తెచ్చిన చేటు | -జైదాస్ | -56 |
| ఫన్నీ సెలక్షన్ | -ఎమ్.రాము | -57 |
| ఎంత బాగుంది | -కాశ్యప్ | -58 |
| అసలు విషయం | -ఆదినారాయణ | -59 |
| లాక్‌డౌన్ | -తోపల్లి ఆనంద్ | -60 |
| లవ్ ఎట్ ఫస్ట్ సైట్ | -దాస్ | -61 |
| అర్జునాయణం | -పెండేల | -62 |
| అలా జరిగి వుంటే... | -శ్రీ | -63 |
| అందుకే! | -ప్రేమ్ | -64 |
| డామిట్ కథ అడ్డం తిరిగింది | -రోహిణి | -65 |
| ష్! | -గిరి | -66 |
| జవాబులేని ప్రశ్న | -దొరశ్రీ | -66 |
| ఇల్లు | -శరత్‌బాబు | -67 |
| నోము | -రంగాచారి | -68 |
| వైరల్ వీరప్ప | -రాంపా | -69 |
| మాస్టరు ప్లాను | -శంబంగి | -70 |
| కరోన లాక్‌డౌన్ కష్టాలు | -టి.భాస్కర్ | -71 |
| బామ్మగారి బంగారపుటుంగరం | -నిరంజన్ | -72 |
| డిట్టు-బిట్టు | -హేమంత్ | -73 |
| బుజ్జి హనుమా! | -ఉత్తమ్ | -74 |

కొత్త శీర్షిక

# Shankar గారి రేఖాశీస్సులు

Happy Birthday



వాసు-మే,1



బాచి-మే,13



విశ్వపతి-మే,17




విజయ్-మే,19



తలిశెట్టి రామారావు
తొలి తెలుగు కార్టూనిస్ట్
-మే,20



హరికృష్ణ-మే,20



ఎమ్.రాము-మే,24



సురేఖ-మే,28

'మేము పుట్టాము... లోకం నవ్వింది...' అంటున్న 'మే' లో పుట్టిన మీ మా కార్టూనిస్ట్ మిత్రులందరికీ **హాస్యానందం శుభాకాంక్షలు.**

(అక్షజ్ఞవారి **'మన కార్టూనిస్టుల రూపురేఖలు'** సౌజన్యంతో)

# తెలుగుకార్టూనిస్టుల దినోత్సవం-2020 సందర్భంగా నిర్వహించిన కార్టూన్ పోటీల్లో గెలుపొందిన విజేతలు

## తలిశెట్టి రామారావు అవార్డు


సునీల
మొదటి బహుమతి


మోహన్ కుమార్
రెండవ బహుమతి


మాంట్‌క్రిస్టో
మూడవ బహుమతి

## శేఖర్ అవార్డు


కృష్ణకిషోర్


## బాపురమణ పురస్కారం


గిరి

## తలిశెట్టి రామారావు అవార్డుపోటీలో విశిష్ట బహుమతి పొందిన కార్టూనిస్టులు


అర్జున్


శేఖర్


ప్రసిద్ధ



ప్రభాకర్


రంగాచారి


జెన్నా



టి.ఆర్.బాబు



వినోద్


ఓనావ


కృష్ణ


శర్మ


వేముల


షేక్ సుభాని


విజయ్


శ్రీధర


తోపల్లి ఆనంద్


గుత్తుల శ్రీనివాసరావు


ఎన్.ధీరజ


హరగోపాల్


కాశ్యప్

## రాగతి పండరి పురస్కారం



## ప్రవర్ధమాన కార్టూనిస్ట్ ప్రోత్సాహక బహుమతి





**విజేతలందరికీ అభినందనలు**

-హాస్యానందం,
బాపురమణ అకాడమీ

## హాస్యానందం నిర్వహించిన

# కార్టూన్ పోటీ ఫలితాలు

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు, కార్టూనిస్టుల హితైషి- డా॥కె.వి.రమణాచారిగారి ఆశీస్సులతో... హాస్యానందం, బాపూరమణ అకాడమీ నిర్వహించిన కార్టూన్‌పోటీల బహుమతుల ఎంపిక ప్రక్రియకు- కళారత్న శ్రీ బ్నిం, ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ సుభాని గార్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.
ఈ పోటీలను విజయవంతం చేసిన కార్టూనిస్ట్ మిత్రులకు ధన్యవాదాలు.
బహుమతులు గెలుచుకున్న కార్టూనిస్ట్ మిత్రులకు అభినందనలు.


-సం॥

### విజేతలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఈ పోటీకు వచ్చిన 75మంది కార్టూనిస్ట్‌ల సుమారు 350 కార్టూన్స్‌లలో దాదాపు 50 కార్టూన్స్ వరకు సమకాలీన సమస్యతో సమన్వయం చేసి గీయటం సంతోషం.

ఐడియా విషయంలో మన తెలుగు కార్టూనిస్ట్‌లు ఏ ఇతర కార్టూనిస్ట్‌లకు ఏమాత్రం తీసిపోరు. ఇవే కార్టూన్స్‌ని మంచి 'composing' తో అద్భుతమైన 'workman ship' తో ఇంటర్నేషనల్ కాంపిటేషన్‌కు పంపితే, 'టాప్ ప్రైజెస్' కొట్టుకు వస్తాయనడంలో ఏమాత్రం సందేహం లేదు.

ఈ పోటీలో 'captionless' కార్టూన్స్ చాలా తక్కువగా వచ్చాయి. వచ్చినవి కూడా 'irrilavent'గా ఉన్నాయి. మంచి వర్క్ ఉన్న కార్టూన్స్ కూడా లేవు. కొందరైతే మొక్కుబడిగా గీసి పంపారు. కొన్ని బాగున్నా, పెద్ద క్యాప్షన్ న్యాయనిర్ణేతల సహనాన్ని పరీక్షించాయి.



మొదటి మూడు కార్టూన్లు సమకాలిన సమస్యని ప్రస్తావిస్తూనే, మానవ సంబంధాలను కూడా టచ్ చేసాయి.

ఈ ఎంపిక నాకు చాలా సంతృప్తినిచ్చింది. విజేతలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

-సుభాని


### సిజేరియన్ అయింది... విజేతలు పుట్టారు.


ఇది వరకు జడ్జిమెంట్ చేసిన వాళ్లు ఒకోక్కటి చూస్తూ... పక్కన పెట్టేస్తూ ఇది కాదు...అదే... ఇందాక చూసింది ఇదీ... అనుకునేవాళ్ళు. చాలా సుఖంగా ఉండేది.


ఇప్పుడు అన్నీ పీడీఎఫ్‌లు చూసుకుంటూ కార్టూన్ వివరాలు రాసుకుంటూ... మెమొరీలో దాచుకుంటూ...వర్క్‌ప్రహసం. ఇది కొంచెం క్లిష్టమే! ఒక రకంగా చెప్పాలంటే నిజమైన పస ఉన్న కార్టూన్లు ఏరడానికి విడివిడిగా ఉండి చూడ్డామే బెటరేమో లెండి. ఒకళ్ళ అభిప్రాయాలు ఒకళ్ళ మీద రుద్దబడవు. ఇద్దరి అభిప్రాయాలు ఒక చోట సర్దుకుంటాయి.





-బ్నిం





రెండవ బహుమతి
6,000 రూపాయలు
పొందిన కార్టూన్
మా యజమాని పంపించారు...
వారం రోజుల్నుంచీ చికెన్ తింటం లేదంటు...
ప్రాబ్లం ఏమిటో కనుక్కోమన్నారు...
వెటరినరీ డాక్టరు
MOHAN KUMAR



మూడవ బహుమతి
4,000 రూపాయలు
పొందిన కార్టూన్
హల్లో పక్కింటిగారూ- గ్లాడ్ టూ మీట్ యూ..
అప్పుడెప్పుడో ఆరేళ్ళ క్రితం ఇంట్లో చేరేప్పుడు
మాట్లాడుకున్నామా- హిహిం.. ఇప్పుడీ వరదల
పుణ్యమాని మళ్ళీ కలుసుకున్నాం ..!!










నవ్య-15, జనవరి-2019 సంచికలో ప్రచురించబడిన కార్టూన్



మానవ తప్పిదాలతో నీకు బోలెడు రోగాలు.... మా జాగ్రత్తలో మేం ఉండాలి కదోయ్!
భూమి
విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్



గోడలు దూకడాలు... కన్నాలు వేయడాలు, జేబులు కొట్టడాలు ... ఎప్పుడో మానేసారా... ఇప్పుడంతా వర్క్ ఫ్రమ్ హోమే.....
ఆన్‌లైన్ మోసాలు
విశిష్ట బహుమతి
1000
పొందిన కార్టూన్
- శేఖర.


కొద్ది రోజుల లాక్ డౌనుకే డీలాపడ్డ నువ్వు, నా స్వేఛ్ఛ గురించి ఎప్పుడైనా ఆలోచించావా?..
విశిష్ట బహుమతి
1000
పొందిన కార్టూన్
ప్రసిధ


వీడిది మరీ జాలిగుండె ప్రభూ... ప్రాణాలు తీసి రమ్మని పంపితే రక్తదానం చేసి మరీ పాపిని రక్షిస్తున్నాడు!
విశిష్ట బహుమతి
1000
పొందిన కార్టూన్
ప్రభాకర్



సడన్‌గా హార్ట్ఎటాక్ వస్తే డాక్టర్‌కు కాల్ చేస్తాం సెల్ లో కరోనా కాలర్ ట్యూన్ వస్తుంటే కట్ చేస్తూ మళ్లీ మళ్లీ చేస్తూ డాక్టర్‌తో మాట్లాడే వరకే పోయాడురా పాపం
విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్



విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
మెజీషియన్



విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
సారీ సార్ బొట్టు... తాళి... మట్టెలు లేక పోతే పెళ్ళి కాలేదనుకున్నా...!
STOP
మమ్మీ... మమ్మీ...
T.R. బాబు


విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
పౌర గ్రంథాలయము
వినోద్



విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
సెలూన్
వాస్తుప్రకారం
హెయిర్‌కటింగ్
చేయబడును......



ఓ అమ్మాయ్..ఈ ఇంట్లో ఓ ముసలమ్మ
ఉండాలి, ఎక్కడుంది..???
విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
Krishna



విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
ఈఆయన కొడుకు,కూతురుఅమెరికానుండి
రావడానికి మూడురోజులుపడుతుందిట.
ఆయన శవాన్ని మార్చురీలో పెట్టి... బంధువులు
ఇక్కడ శవ జాగారం చేస్తున్నారు!...
SARMA


...ఇంటిల్లిపాది నెలల కొద్దీ ఇంట్లోనే ఉంటే
రాదా మరి!!
Electri Bill 50000/- Per Month
విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
వేముల



విశిష్ట బహుమతి
1000
పొందిన కార్టూన్
అమ్మాయి ఏ గదిలో ఉందో
ఫోన్ చేసి బయటికి రమ్మని
పిలువు



విశిష్ట బహుమతి
1000
పొందిన కార్టూన్



విశిష్ట బహుమతి
పొందిన కార్టూన్


అవతల 'ముహూర్తం' టైం అవుతూంటే,
చిన్నప్పుడు 'డ్రోన్' చూడలేదంటూ ఎంతసేపయ్యా
బాబూ నీ ఆటలు?
విశిష్ట బహుమతి
పొందిన కార్టూన్


ఇప్పుడు కూడా ప్రేమ,అభిమానం అంటూ ఇలా మీ పెద్దబ్బాయి చుట్టూ తిరిగితే ఎలా అత్తయ్యా...!!!!మిగతా ఇద్దరు కొడుకులు దగ్గరకీ వెళ్ళొచ్చుగా...
గుత్తుల శ్రీనివాసు
విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్


విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
1
2
3
4
ఎన్ ధీరజ..


విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
..ఆయన కంటే నా జీతం పాతికవేలెక్కువ
పాలగ్లాసు ఆయన్నే తెమ్మను బామ్మా..
నా కంటే ఆయనెందులో గొప్పని...
..హరగోపాల్...


విశిష్ట బహుమతి
1000 రూపాయలు
పొందిన కార్టూన్
ఇంగ్లీషా! తెలుగు, అనే మీమాంసలో!
ఉన్నాం! అందుకే, ఇలా...
28-03-2020
A = AMMA
AA = AAVU
B = BADI
D = DEMUDU
E = EEGA

## రాగతి పండరి పురస్కారం



ప్రముఖ కార్టూనిస్ట్ కుమారి రాగతి పండరి జ్ఞాపకార్థం **'రాగతి పండరి పురస్కారం'**-

**2020** సంవత్సరానికి గాను శ్రీమతి పద్మగారికి అందజేయబడుతుంది.

*(శ్రీమతి పద్మగారు 1985 నుండి అవిరామంగా కార్టూన్లు వేస్తున్నారు. ఇప్పటిదాక సుమారు 3000పైగా కార్టూన్లు వేసారు.)*

*రూ.3,300 నగదు పురస్కారం, ప్రశంసాపత్రం*

*బాపు రమణ అకాడమీ, ఆత్రేయపురం, హైదరాబాద్ వారు అందజేస్తారు.*




## ప్రవర్ధమాన కార్టూనిస్ట్ ప్రోత్సాహక బహుమతి

(ఒకొక్కరికి) రూ. 1,000/-లు + జ్ఞాపిక

కార్టూన్‌కళ పట్ల ప్రేమను పెంచుకుని, ఇప్పుడిప్పుడే కార్టూన్లు వేస్తున్న వర్ధమాన కార్టూనిస్టులను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో హాస్యానందం తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా ఇద్దరు వర్ధమాన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహక బహుమతులు అందజేస్తుంది.




**వై.శ్రీకర్**
**7వ తరగతి**
**మంగళగిరి**






**వి.షణ్ముఖిధరణి,**
**6వ తరగతి**
**మెట్‌పల్లి**




### గమనిక


**బహుమతి ప్రదానోత్సవ సభ వాయిదా!**

ప్రతియేడు మే 20న కార్టూనిస్ట్‌లందరూ కలుసుకునే తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం వేడుకలు ఈ సంవత్సరం 'కరోనా లాక్‌డౌన్' పరిస్థితుల వలన వాయిదా వేయడం జరిగింది.
పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక, సభ ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తాం. గమనించగలరు.




# మనవారు....

తలిశెట్టి
రామారావు






సొగసు చూడ తరమా!
ఆహా! నా సొగసే కని మరుడే దాసుడు కాడా - ఆహా....
నననా నానననా నని నానా దాసుడు కాడా- ఓహో
లాలాలల్లలలా లాలాలా లీలీలి లాలా - ఆహా
ఆహా! నా సొగసే- అహాహా నా సొగసే....
ఓహో



దోబూచి
బాలి
చెప్పుల షాపు

# మున్ముందు...

చంద్ర





అందం
సత్యమూర్తి BV
ఏమి అందం, ఏమి అందం
ఆ దర్జా చూడు...చూడు
అసలంత అందంగా ఉండడం
నేనెక్కడా చూళ్లేదు
అంత నీటుగా స్టైలుగా ఉండడం
నేనూ ఎక్కడా చూళ్లేదు
ఎప్పటికైనా అలాంటి కుక్కని పెంచుతాను



రాజా ఇటుకలూ సున్నమూ కావాలి!
జనం తుప్పలు తెప్పలుగా చస్తున్నారు
ఎందుకూ
మంత్రీ.. జనాలు ఎందుకు చస్తున్నారు?
జనం చావుకి అపరిశుభ్రతే కారణమా..?
మన వైద్య శిరోమణి ఎక్కడ?
పిచికారి చేస్తే క్రిములు చచ్చి జనం బతుకుతార్లు
..పిచికారి నా పిండాకూడు..
మేఘాలు వర్షిస్తాయి! కిల్‌క్రిమి వానలో జనం తడిసి శుభ్రమౌతారు!
మరి మేఘాలకి మందెలా ఎక్కించేది ప్రభూ??
చావరు!



లోగుట్టు
Ramakrishna
ఓకే! మీరు చెప్పే ఆ డాక్టర్ మన్మధరావు దగ్గరే చెకప్ చేయించుకుంటాను!
సరేనా? కాని... ఓ కండిషన్!
ఆయన ఎగ్జామిన్ చేసేప్పుడు సిస్టర్ని కూడా అక్కడే ఉండమనండి!
వ్వాట్...? ఎ వెరీ డీసెంట్ డాక్టర్... ఆయన్నే అనుమానిస్తావా? నాన్సెన్స్!
పేరు మన్మధరావే కాని, ఆయన చాలా పెద్దమనిషోయ్!
సిటీలో ఎంత రెప్యుటేషనుంది! ఆయన మీదే అపనమ్మకమా?!
నాకు ఆయన మీద నమ్మకం లేక్కాదు!
బైట వెయిటింగ్ రూమ్‌లో ఆ సిస్టర్‌తో కుళ్ళు జోకులేసుకుంటూ పరాచికాలాడే తమరి మీద నమ్మకం లేక!!

# అతి తెలివి




ది సూపర్ మాన్
నేనొక మనిషిని...
సూపర్ మనిషిని...
క్రూర మృగాలను జయించాను...
కొండల్ని పిండి చేసాను...
సముద్రాలను మథించాను...
అణ్వాయుధాలను సాధించాను...
విశ్వాన్ని జయించాను...
...మరి నన్ను?!

# అనుమానాలు

రాగతి పండరి





పుల్ల-దూది!
కార్టూన్ కథ
మేము నూతనముగా నిర్మించబోవు గొప్ప చిత్రరాజము 'నవరసాలు'లో నటించుటకు నూతన నటీనటులు కావలెను!
(ప్రకటన వెలువడింది)
అప్పటికే ఫిలిం ఇనిస్టూట్లో నేర్చుకున్న నటనతో చింతేష్ సిద్ధంగా వున్నాడు!
ఫ్రెండ్ ఫోటోగ్రాఫుతో నవరసాల ఫోటోలు తీయించి పంపేడు!
మర్నాడే ఫోటోలు తిరిగొచ్చాయి! దాన్లో లెటర్- ఫోటోలు మీ మొహంలా ఉన్నాయి! ఒక హావం లేదు! ఒక భావం లేదు!
ఏడుపు మొహాలతో మిత్రులిద్దరూ పార్కు కెళ్లారు - అక్కడ..
చెవిలో గులిమి తీసే అద్భుత దృశ్యము!!
పుల్ల తిప్పుతోంటే చెవి వోనరు మొహంలో రకరకాల హావభావాలు!!
చింతూ! ఇంద ఈ పుల్లతో చెవిలో మెల్ల మెల్లగా తిప్పుకో! నేను ఒకో ఫీలింగూ కాప్చర్ చేస్తా!
ఆహా! హైతుగావుంది! ఇది హైతురసమేమో!
ఇది సుఖ రసం!
విరసం
మత్తు లేకే తూలు రసం!
సరసం
కితకిత రసం!
స్తబ్ద రసం లేకే నీరసం!
బాబోయ్ చచ్చాన్రోయ్!
బాధా రసం!
ఇదేం రస మంటావ్?
అయోమయ రసం!
సర్లే! నవరసాలూ తీశావా?
నవరసాలేం ఖర్మరా! పాతిక రసాల్దాకా పిండేను! పంపుకో!
వండ్రఫుల్! మేము ఇటువంటి నటుడి కోసమే చూస్తున్నాం! యువార్ సెలెక్టెడ్!!
మెసేజ్ వచ్చింది!
ఫిలింఇనిస్టూట్లో లక్ష కట్టేను! లక్ష చెయ్యలేని పని చిన్నపిల్ల...
పిల్లకాదు పుల్ల!
అదే! పుల్ల... చేసేసింది! నాకు పుల్లేదైవం దూదే దేవుడు!
తర్వాత - చెవినొప్పిగా వుందని డాక్టరు దగ్గర కెళ్లాడు చింతేష్!
మీ కర్ణభేరి ఛిన్నం పడిందండీ! లోతుగా తిప్పేసారు! రసం మాటేమో గాని రసి కారుతుంది లైఫంతా!!


లాక్ DOWN
జిల్లా యస్పీ డింబక్ రావ్ అదృశ్యం!! గత వారం రోజులుగా కనిపించని వైనం
పోలీస్ వర్గాల్లో కలవరం.. యస్పీ భార్య ఫిర్యాదు..!!
పోలీస్ స్టేషన్
యస్పీ గారు కనిపించడం లేదా! కళ్ళజోడు పెట్టుకు చూశారా!?
సరే మేడం ఎక్కడున్నాగానీ 24 గంటల్లో మీకు సమాచారం ఇస్తాం!!
అన్ని చోట్లా వెదికాం ఎక్కడా కనిపించలేదు మీరు వస్తే ఆఖరి ప్రయత్నం చేద్దాం!! రండి!!
ఈ వారం రోజుల్లో ఆ డింబక్ గాడిని మేము తీసుకు రాలేదే!!
నరకం
నేను దొరుకుతానా.. అందుకే మారువేషంలో చిన్ని దొంగతనం చేసి ఇక్కడ కూర్చుంది లాక్‌డౌన్‌లో నా చేత ఇంట్లో పనులు చేయించడం నీ వల్ల కాదు!!


STAY HOME
STAY SAFE





లాక్‌డౌన్ నిబంధనలనుల్లంఘిస్తూ, పదే పదే రోడ్లమీదకి వస్తున్నవారికి నయానా, భయానా చెప్పి, గుంజీలు, కప్పగంతులు, పొర్లుదండాలవంటి శిక్షలు వేస్తున్నా, ఇంకా మారనివారికి...ఇలాంటి శిక్షలు వేస్తే ఉభయతారకం అన్న ఆలోచనకి చిత్రరూపం ఈ కార్టూన్ కథ!


పాపం బుజ్జి పిట్ట
Krishna
దాహం... దాహం...
వెంటనే నీళ్ల కోసం వెతకాలి...
అయ్యో! ఇందులోంచి ఒక్క చుక్క కూడా రావట్లేదు... అలా సిటీ వైపు వెళ్ళి ట్రై చేస్తా!
హమ్మో!... ఈ సిటీలో దాహంతో కన్నా పొల్యూషన్‌తో చచ్చిపోయేలా ఉన్నా!
నీళ్ల కొరకు
హమ్మయ్య!
నీళ్లు డబ్బులకా!... నేనిచ్చుకోలేను... చచ్చిపోయేలా ఉన్నా!... గుక్కెడు నీళ్లు పోయండి సారూ...!!!
డబ్బుల్లేకుండా నీళ్లివ్వడం కుదర్దు!... పో! అవతలికి!!
నీళ్ల బాటిల్ ఒకటి 20/-
నిజంగానే పాపం బుజ్జిపిట్ట (చచ్చి) పోయింది.... దాహం తట్టుకోలేక!
కాబట్టి మనతో బాటు జీవిస్తున్న బుల్లి నేస్తాలను కాపాడుకుందాం... ఇళ్ల ముందు నీరు పెడదాం!

# మూగ కోరికలు

కామేష్


భక్తాగ్రేసరా... నీ తపస్సుకి మెచ్చాను..! కోరుకో వరాలు..!!
కోరికల్లే నట్టున్నాయి పాపం..! సరే..పోదాం..మరింకెందుకు..!!
స్వామీ...గడ్డం అడ్డం..పడ్డంవలన...నా కోరికలు నీకు వినిపించలేదు... ఆగు...స్వామీ...ఆగు...!!!
కామేష్




# అష్టవిధ నవనాయికలు పద్యాలా కార్టూన్లు

-శ్రీ




స్వాధీన పతిక
చెప్పినట్లువిని కోరినట్లు జరుపు మగడు గలది




ఇరుగు పొరుగు వారు ఏమైనా అనుకోని
భర్త హెల్పుపొంద భార్యలక్కు
చాటుకుండనన్ను స్వాధీనపతికన
ఏమి లెక్క జేయ నేడ్వనిండు




వాసక సజ్జిక
ప్రియుడు ఇప్పుడే వస్తాడని పడకగదినీ, తననూ అలంకరించుకొనునది




జాస్మిను విరిదండ జడలో తురుముకొని
వైటుకలరు శారి నీటు గట్టి
వైపు కన్లడవలె వాసక సజ్జికై
నవ్వుమోము తోడ లవ్వుజూపి



విరహోత్కంఠిత
సంకేత స్థలమునకు ప్రియుడు రానందున విరహముచే చింతించునది




ముద్దుముచ్చటాడి మురిపాలు తీర్చడు
కలుగ కోర్కెతనకు నిలువనీడు
వేగిపోవుచుంటి విరహోత్కంఠినై
సిగ్గువిడచి ఏమి చెప్పగలను



విప్రలబ్ధ
చెప్పిన ప్రదేశానికి ప్రియుడు రాక మోసం చేయగా రాయబారము పంపిన మోహిని




అతడు రమ్మనియెను ఐమాక్సుహాలుకి
తాను లేడు సరియ - ఫోను ఆపు
వెర్రిదాననేను విప్రలబ్ధగనైతి
పురుషులందు లేరు పుణ్యు లెవరు -



**ఖండిత**
ప్రియునియందు పరస్త్రీ సంగమ చిహ్నములను చూచి అసూయపడునది




చాటుగాను చేయు సరసాల కథతెలిసి
మీదు రాసలీల మితులుదాటి
చాలునింక పోదు పోలీసుదానాకు
కచ్చ తీర్చుకొందు ఖండితగుచు-




**కలహాంతరిత**
భర్తను అవమానించి తర్వాత పరితపించునది




గరలు ఫ్రెండు తోడ సరసమాడేతెంచ
హోటుహోటుగాను తాటతీతు
గాని జాలిపొంది కలహాంతరితనౌదు
కక్షమిగులకూలు కాపురమ్ము



**ప్రోషిత భర్తృక**
కార్యసిద్ధికై భర్త దేశాంతరము వెళ్ళగా ఆందోళన పడునది




ఎదురుగావున్న ఏదేదో ఎత్తి పొడిచి
క్యాంపుకేగ మరల సోపుగాను
ప్రోషిత పతికయనట్లు ఫోను బట్టి
పిచ్చి ఎక్కునట్లు పిలుచు మగని-



**అభిసారిక**
తనని తాను బాగా అలంకరించుకొని ప్రియుని కోసం సంకేత స్థలమునకు పోవునది






నైటు టిన్నుదాక నాథుండురానిచో
పబ్బుకైన నైటు క్లబ్బుకైన
ఆటొనెక్కిపోదు అభిసారికయనగ
రిస్కు కనక హెచ్చురేటు ఆనక-


నవరసాలతో బాటు... అందులో శృంగార నాయికా భేదాల్ని ఎనిమిది రకాలుగా విభజించి చెప్పింది నాట్యశాస్త్రం.
అంటే... 'మూడ్స్ ఆఫ్ రొమేంటిక్ విమెన్' అన్నమాట- అలా... శాస్త్రోక్తంగా బాపుగారు అష్టవిధ నాయికలని చిత్రించారు.
ఆ నాయికా స్వభావాలని 'నవతర నాయికలకి' అన్వయిస్తూ... 'పద్యాలు-కార్టూన్స్' అందిస్తున్నారు నాట్యరూపక రచయితగా విఖ్యాతులైన మన 'కళారత్న' బ్నిం.


# దానకర్ణులూ జిందాబాద్!..


nagisetty..
9849434550





పదహారేళ్ళ వయసు
[సునామి నుండి కరోనా వరకు]
2004 - 2020
సునామి
2004
కరోనా
2020
మనిషి విజ్ఞానం ఆకాశం అంత!
కానీ ప్రకృతి ముందు మనిషి ఎంత?


దెయ్యం కోరిక!
- BANNU*
బన్ను బాబుకి 'దెయ్యాన్ని రప్పించటం ఎలా?' అనే పుస్తకం దొరికింది!
దెయ్యాన్ని రప్పిస్తాను! హా...హా!!!
అనుకున్నట్టే 'దెయ్యం' వచ్చేసింది!
ఏంట్రా!... నీకు 20 కేజీల బంగారం కావాలా?... నన్ను కడుపుబ్బా నవ్విస్తే ఇస్తాను... లేదా చంపేస్తా!
దెయ్యానికి 'హాస్యానందం' ఇచ్చాడు! దెయ్యం బన్నుబాబు కోరిక తీర్చింది!!
హ హ్హా...హ్హా!!
శుభం!


కిటుకు
సరుకులు నిండుకున్నాయి ఈ రోజు మంచి నీటితోనే సరి
తీరిగ్గా పేపర్ చదువుతున్నావా..? ఈ నెల కిరాయా ఇవ్వకపోతే మర్యాదగా ఇల్లు ఖాళీ చెయ్...!
నా లాంటి వాడు బతికి
చావు పుటుకలు, కలిమి లేములు, వైవాహి నాలు. కలిగిన వారు కొంత సంపాదన దేవుడికే తిరిగి ఇవ్వాలి నాయనలారా..!
హుండీ



లిఫ్ట్
- ప్రభాకర్
వావ్ !
ఎన్నాళ్లనుంచో లిఫ్ట్ ఇస్తానని మీవెంట పడుతుంటే ఇన్నాళ్లకు కరుణించారు !
ఈరోజే ప్రిపేర్ అయ్యొచ్చా మరి !
ప్రిపేర్...? ఏదైతేనేం నాకోరిక తీరబోతుంది కమాన్... ఎక్కండి!
అదేంటో టైరు !... ఎక్కడైనా పంచరేయించాలా ?!
లేదు ... నాసేఫ్టీ కోసం !




అచ్చే దిన్!
చక్రవర్తి
భైరవ కోన రాజ్యాధిపతికి.. పిల్లలు లేరు..
ఆ దిగులు తోనే రాజదంపతులు కన్ను(ళ్ళు) మూశారు..!!
రాజ్య సంప్రదాయం ప్రకారం వారసుడి ఎంపిక కోసం పట్టపుటేనుగుకి పూలదండ అందించి.. రాజ్యమంతా తిప్పడం మొదలెట్టారు!
దుమ్ము లేచిన ఆ సందోహంలో ..ఎవరో ఒక్కసారి గా తుమ్మారు.. అంతే!! జనం.. కరోనా..కరోనా..అని పరుగులు తీశారు..
హాచ్ఛ్!!
బాబోయ్ కరోనా..!!
అప్పుడే.. అనుకోనిది జరిగింది..!! బెదిరిన పట్టపుటేనుగు పూలదండను విసిరేసింది!! అది వెళ్ళి ..అటుగా వెళ్తున్న..
ఊర కుక్క మెడలో పడింది..!!
అంతే.. కాలభైరవ మహారాజ్‌కీ జై..!! అంటూ రాజ్యప్రజలు కుక్కను సింహాసనం ఎక్కించారు..!!
అప్పటి నుండే.. "ప్రతి కుక్కకీ.. ఓ రోజొస్తుంది" అనే సామెత మొదలైంది!! అనర్హులకి.. అచ్చే దిన్.. కూడా..!!
సమాప్తం??

# పెళ్ళి చూపులు


అల్లోపతి డాక్టర్ దగ్గరకు వెళ్ళినా..
హోమియోపతి డాక్టర్ దగ్గరికెళ్ళినా...
నాటు మందులు వాడినా!.
మీ జబ్బు తగ్గలేదా..
అవును..
అంతేనా...! ఇంతకీ
మీకున్న రోగమేంటో..
అనుమానపు రోగం!!


ఓనావ్య
ఓ సెల్ఫీ స్టోరీ
కుంచే మురళి
నేనంటే మా ఆవిడకు గౌరవం అంతకు మించి భయం
ఏంటీ? అంట్లు తోమడం ఇంకా కాలేదా? అదవ్వగానే రూములూ, హాలు తడిగుడ్డ పెట్టేయండి!!
పిల్లలు నామాట జవదాటరు
ఛల్ ఛల్ గుర్రం...చలాకి గుర్రం...
డాడీ...తర్వాత నన్నూ ఇదు రౌండ్లు తిప్పాలి!!
మా అమ్మానాన్నలంటే నాకిష్టం వారిని ప్రేమగా చూసుకుంటా
మీరిక్కడ ఉంటేనే నేనక్కడ ప్రశాంతంగా ఉండగలను..అర్థం చేసుకోండి...
వృద్ధాశ్రమ
నా వర్క్‌కి మేనేజర్ ఫిదా అవుతాడు
ఏంటయ్యా ఇది?! ఏం డ్రాఫ్టింగ్... నీ మొహంలా ఉంది..స్టెనోని చూసి నేర్చుకో...
నేను లేకపోతే నా ఫ్రెండ్స్ టీ కూడా తాగరు
బార్ & రెస్టారెంట్
ఒరేయ్ బిల్లు కట్టేసి త్వరగా ఇంటికెళ్ళిపో...బై..బై..
5000
ఇలాంటి సెల్ఫ్ ఉబ్బాగాళ్లను మనం ప్రతిరోజూ చూస్తానే ఉంటాం



నిజం!!
LINE & CONCEPT
SAI KRISHNA PONNAGANTI

# అర్ధరాత్రి అలజడి


-శ్రీ అక్కెర



# వీడింతే...!



నమస్కారమండి..!
ఈవిడ వెంకట తాయారమ్మ గారని.. పక్కిల్లు..
నీకెన్నిసార్లు చెప్పాలి ఎవరితో బడితే వారితో స్నేహాలు వద్దని మనమేంటి మనవంశమేంటి
మనుషులంతా సమానమే అంటరానితనం అమానుషం...
ఏరా... అంతకంటే వేరే పాఠాలు లేవా చదవడానికి...
ఫలానా కులపోళ్ళతో స్నేహం చెయ్యొద్దు అన్నాడ్రా మా నాన్న అసలు కులమంటే ఏంట్రా..?
ఏమోరా నాకు తెలీదు
అమ్మగారూ... త్వరగా రండి.. అయ్యగారు రోడ్డు మీద బండి మీదనుంచి పడిపోయారు
OPARATION
రక్తం బాలా పోయింది రక్తం ఎక్కించాలి B+ వ్యక్తిని చూడండి
నువ్వెవరో తెలీదుగాని దేవుడిలా వచ్చావు నాయనా నీకు దండాలు
ఎవడో బడితే వాడి రక్తం ఎక్కించేస్తారా? వాడి కులగోత్రాలు చూడరా? పరువు తీసేరు కదే..
ఛీ వీడింతే


భూ లోకంలో
యమ లోకం!!
MOHAN KUMAR
ఖిళ్ ఖిళ్ ఖిళ్..
ఈ టెస్టులు కంపల్సరీ.. తర్వాత మందులిస్తా..
OK నా?
CT SCAN
X RAY
BLOOD TEST
... ఇంకా చాలా టెస్టుల తర్వాత
టెస్టులన్నీ చేయించుకున్నా..
మందు ఇవ్వండి..



భూమి కోరిక
వడ్డేపల్లి వెంకటేశ్వర్
ఒక రోజు భూమి పరమేశ్వరుణ్ణి వేడుకుంది.
స్వామీ..
ఈ మనుషులు నన్ను అన్ని విధాలుగా నాశనం చేశారు.మీరే నన్ను ఆదుకోవాలి.
కనపడని సూక్ష్మ జీవులను సృష్టించు.
ఆ తర్వాత అంతా మంచే జరుగుతుంది.
అలాగే పరమేశా.. ధన్యవాదాలు.
క్రిములు సృష్టి జరిగింది.
అవి మనుషులను భయపెట్టాయి
మనుషులు ఇళ్లల్లో దాక్కున్నారు
రోడ్లు ఖాళీ అయ్యాయి.
పొల్యూషన్ తగ్గింది.
భూమి కోరిక నెరవేరింది



ఖళ్
(కామిక్ స్ట్రిప్)
గీత-రాత
— వర్చస్వి
ఖళ్! ఖళ్! ఇదిగో కోడలా నా మనవడ్ని త్వరగా ఓ ఇంటివాడ్ని చేయి! చూసి పోతా!
అలాగే అత్తా!
దాందేముంది? అమ్మ చెప్పినట్టే చేద్దాం! పెళ్ళికూతురు పోస్ట్ గ్రాడ్యుయేట్ అయి ఉండాలి! కట్నంవొద్దు గానీ పిల్ల తండ్రికి బంజారాహిల్స్ లో...
కనీసం ఓ గెస్ట్ హౌస్ కన్నా... ఊరవతల ఫాంహౌసూ ఉంటే చాలు..!
ఓకే
పెళ్ళి చూపులు-1
మా వాడు కాలిఫోర్నియా! ఇదిగో స్కైపు!
అవునా... కాలిఫ్లవర్ తో ఎన్ని రకాల వంటలు చేయగలవు అమ్మాయి
పెళ్ళి-చూపులు-2
బాహ్ మోడ్రన్ గా ఉండాలి పొద్దున్నే 108 తులసి ప్రదక్షిణం చేయాలి! రాత్రుళ్ళు మా కాళ్ళు పిసికి అప్పుడు పడుకోవాలి
పెళ్ళి-చూపులు-58
వాడికి ఇద్దరక్కలు!! వాళ్ళ పిల్లలందరికీ
మా వాడే రోజూ డయాపర్లు మారుస్తాడు! నువ్వు కిమ్మనరాదు...
పెళ్ళి-చూపులు-108
పొద్దుట నమకం-
మధ్యాహ్నం చమకం- రాత్రి అతిరుద్రం ఉంచనుగా చదవాలి!
ఖళ్...ఖళ్..! వెధవకి నలభై వచ్చుంటాయి... పెళ్ళి చేసే దేమైనా ఉందా లేదా కోడలా?
ఏంటి చేసేది? పెళ్ళి బాకీ పోయిందని ఏదో 'షాదీ కరోనా' అనే అమ్మాయ్ ని చేసేస్కున్నాట్ట! అంతే... భళుం!


తనదాక వస్తే...
..హరగోపాల్..
జీవితంలో అన్నీ సాధించాం జానకీ.. కానీ విదేశాల్లో వున్న
మన పిల్లల్ని ఓ సారి రమ్మను..చూడాలనుంది..
ఒరేయ్ అబ్బాయిలూ ఒక్కసారి వచ్చెళ్లండిరా.. మిమ్మల్ని చూడాలనుంది..
పని వత్తిడి వల్ల రావడం కుదర్డటండీ....
నాలాగే మా నాన్న కూడా ఇలాగే భాధ పడుంటాడు కదా మా నాన్న కూడా ఎన్నో సార్లు నన్ను ఊరికి రమ్మన్నా వెళ్లలేదు..పట్టించుకోలేదు.. తప్పు తెలిసింది.. అమ్మా నాన్న మించిన దైవం లేరు..మా నాన్న ని చూడాలనుంది ఊరెళ్దాం పద జానకీ...
ఏదైనా తన దాకా వస్తే కానీ తెలీదంటారు
..హరగోపాల్..
శుభం



ప్రజ్ఞ
ప్రజ్ఞ షాప్ నుంచి ఇంటికి వెళ్తుంది.
మధ్యలో స్కూటర్ ఆగి పోయింది.
స్కూటర్ ఎంతకూ స్టార్ట్ కావడంలేదు. కర్ఫ్యూ టైమ్ 10ని॥ లలో మొదలౌతుంది.
అటే జన సంచారం కూడా లేదు.
ఇంతలో ఇద్దరు కుర్రాళ్లు అటు కేసే వస్తున్నారు.
అర్రె, ఒంటరి పిల్ల. బ్లాక్‌లో కొన్న మందుకి మంచి పసందు!!
పాపా... రా... ఎంజాయ్ చేసుకుందాం.
వీళ్ళ బారినుంచి ఎలా తప్పించుకోవాలి. ఆ...ఐడియా!!
నేను క్వారంటైన్ నుంచి పారిపోయి వచ్చాను. ముందు నన్ను దూరంగా తీసుకు వెళ్ళండి!!
అయ్యో, బాబోయ్!!
బ్రతికి పోయాను. పోలీసులకి ఫోన్ చేసి, క్షేమంగా ఇంటికెళ్ళాలి. లేకుంటే ఇలాంటి ప్రమాదాలే రావొచ్చు!!


నేను చెప్పేలవ్ స్టోరీ మీరెక్కడా విని - చూసుండరు సార్ !
ఘాఢంగా ప్రేమించుకున్న హీరో హీరోయిన్ల మధ్య ఇగో ప్రోబ్లమ్ వచ్చి బ్రేకప్ చెప్పుకుంటారు
ఆ తర్వాత పట్టుదలలకు పోయి ఇంట్లో పెద్దలు చూసిన సంబంధాలకు ఒప్పుకుని పెళ్లికి రెడీ అవుతారు
కానీ ఈలోపు వాళ్లిద్దరికి కరోనా లక్షణాలు కనిపించడంతో వీళ్లను క్వారంటైన్‌కు తరలిస్తారు అలా వారి రెండు పెళ్లిళ్లు ఆగిపోతాయి
క్వారంటైన్ టైమ్‌లో హీరో హీరోయిన్ల మధ్య మళ్లీ ప్రేమ చిగురించి బయటకు రాగానే గుళ్లో పెళ్లిచేసుకుంటారు
వీళ్లతో పెళ్లికి ఒప్పుకున్న ఆ సెకండ్ హీరో - హీరోయిన్లకి వీళ్లే దగ్గరుండి పెళ్లి చేస్తారు
ఈ సినిమా టైటిల్ కరోనా చేసిన పెళ్లి
ఈ కథ విని మూర్ఛపోయిన నిర్మాత మళ్ళీ ఇంతవరకూ లేవనేలేదు !
T.R.బాబు



✵ వానతెచ్చిన చేటు ✵
జైదాస్
ఏమోయ్! చలిగాలొస్తోంది... వర్షంవచ్చేలాగుంది... త్వరగా చీర విప్పుకు రావే!
ఏంటేంటీ... చలేస్తోందా? చీర విప్పుకురావాలా? బుద్ధుందా మీకసలు?!!
ఠప్!
అయ్యో! బయట ఆరేసిన ఈ చీర సంగతి ఆయన చెప్పింది?!
Jayadass

# ఫన్నీ సెలక్షన్

-M.రాము



# ఎంత బాగుంది!




బ్రేకింగ్ న్యూస్
దేశం లో మితి మీరిన శాంతి!
రోగులు, రోడ్డు ప్రమాదాలు లేక, ఆసుపత్రుల మూసివేత!
కరువు, కరోనాలు సునామీలు, ఎలా! వుంటాయని చిన్నారులలో సందేహం!
ఒలింపిక్స్‌లో అన్ని స్వర్ణాలు భారత్‌కే!
టి.వి., పేపర్, పగటి కలలా! లేవండి!
రాబోయే రోజుల్లో, వార్తలు, ఇలా వుండాలని నా కల!

# అసలు విషయం


ఆదినారాయణ




'లాక్ డౌన్'
తోపల్లి ఆనంద్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'కరోనా' మహమ్మారిని అరికట్టడానికి 'లాక్ డౌన్' ప్రకటించగానే సుబ్రాక్ భార్య సుశీల ఎగిరి గంతేసి వెంటనే ఇంటికి తాళం పెట్టి సికింద్రాబాద్ లో వున్న తల్లిగారింటికి చెక్కేసింది! 'నేను రెస్ట్ కోసం వెళుతున్నా, లాక్ డౌన్ తీసాక వస్తానంటూ' సుబ్రాక్ కి మెసేజ్ పెట్టింది!
ఏంటి గురూ! 'లాక్ డౌన్', వర్క్ ఫ్రమ్ హోమ్ పైగా మీ ఆవిడ కూడా లేదాయె! ఎంజాయ్ బాస్ ఎంజాయ్!
సుర్నాథం.. జోకులొద్దు! ఏదో లాక్ డౌన్ పేరుతో ఇద్దరం ఎంజాయ్ చేయచ్చని ఆశ పడ్డా! ఇపుడు వంట పని, ఇంటి పని.
ఆవిడకి రెస్టు, నాకు రొప్పు! ఒరేయ్, నువ్వు నాకు నిజంగా ఫ్రెండ్ వైతే వెంటనే మా ఆవిడ ఇంటికొచ్చే ఐడియా ఏదన్నా ఉంటే చెప్పు, లేదా మీ ఇంటికి పోరా!
ఐడియా అన్నావు కాబట్టి నీకో ఉచిత సలహా ఇస్తా! అది క్లిక్ అయితే నీ అదృష్టం, అన్నట్టు నాకో మాంచి పార్టీ ఇవ్వాల్రోయ్!
సరే! ముందు చెప్పరా!
ఏంలేదురా! మన ఆఫీసులో పనిచేస్తున్న సైనో 'రాణి' ని వాళ్ళ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ వాళ్ళు లాక్ డౌన్ కారణంగా ఖాళీ చేయమన్నారట, ఆవిడకి మీ ఇంట్లో లాక్ డౌన్ ఎత్తేసే దాకా 'వసతి' ఏర్పాటు చేస్తున్నానని మీ ఆవిడకి మెసేజ్ పెట్టు
అలా చేస్తే నా కొంపకే ఎసరు రాదు కదా! సర్లే, ఇపుడే మెసేజ్ పెడతా! చూద్దాం!
... మెసేజ్ పంపిన గంట తర్వాత:
సుబ్రాక్! బైట ఏవండీ.. అంటూ తలుపు కొడుతున్నారు, మీ ఆవిడ గొంతులా వుంది చూడు!
ఇంకెవరు సుశీలే! అలా సుర్నాథం సలహాతో లాక్ డౌన్ కాస్తా సుబ్రాక్ కి 'బ్రేక్ డౌన్' అయింది!

# లవ్ ఎట్ ఫస్ట్ సైట్ !


ఐ లవ్ యూ!... మీరు మొదటి చూపులోనే నచ్చేసారు... లవ్ ఎట్ ఫస్ట్ సైట్!
అలాగా!!!
మీ పేరు?... ఏజ్?...
నీరజ్!... ఇరవై ఆరు!
ఏం చదివారు? ఏం చేస్తున్నారు?
యం.టెక్... విప్రోలో జాబ్!
శాలరీ?!
రెండు లక్షలు!
మీదే ఊరు? ఏ కులం?
రావులపాలెం, ఫలాన కులం!
ఓ! మా కులమే!!
మీకు ఆస్తి ఎంతుంటుంది?
యాభై ఎకరాల పొలం, ఆరు ఎకరాలకొబ్బరితోట, రైస్ మిల్, స్వంత ఇల్లు!
మీ ఫ్యామిలీలో ఎవరెవరుంటారు?
మా అమ్మనాన్నకు నేనొక్కడినే!
ఐతే ఓకే! నేను కూడా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను... నాది కూడా లవ్ ఎట్ ఫస్ట్ సైట్!


అర్జునాయణం
-పెండేల
“సత్యా శారీస్” ప్రొప్రైటర్ శ్యామ్ గారి భార్య సత్య గుడిలో పరిచయమైంది....
అర్జున్ (ప్రొ: ఆశా శారీస్)
ఆశ
..ఆవిడకు 31 తేదీల నగలు వున్నాయి, వాళ్ళ విల్లా విలాసవంతమైనది, వాళ్ళ కారు రేంజి బెంజి....
వాళ్ళదీ మన షాపంత షాపే...రెండు షాపులూ ఒకే సంవత్సరం ప్రారంభించారు...కాని వాళ్ళ ఆదాయం ఆ చెట్టయితే మన ఆదాయం ఈ బోన్సాయ్
అందుకే అసూయ ముందు, ఆడది వెనుక అన్నారు.
అయితే చేతకానితనం ముందు, మీరు వెనుకా?
ఆశా! దేవుడు మనకు ఇచ్చిన దానిని ప్రసాదంగా భావించాలి.
కొన్ని రోజుల తరువాత...
బ్రేకింగ్ న్యూస్
TV
యావండీ! “సత్యా శారీస్” మీద ఐ.టి. దాడులు.... ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని విల్లా, కారు, నగలు జప్తు చేశారట. శ్యామ్ గారికి బీపీ, షుగర్ ఎక్కువగా వున్నాయట...
చూశావా ఆశా! నిజాయితీని మించిన ఆస్తి మరొకటి లేదు...మనది స్వచ్ఛమైన తెల్లధనం....తెలుపు ప్రశాంతతకు చిహ్నం.... ప్రశాంతత ఆరోగ్య ప్రదాత....



అలా
జరిగివుంటే...
sree
నాన్నా..భూమిమీద 84 లక్షల ప్రాణులున్నాయట కదా...!
వాటన్నింటికీ మనిషే లీడర్ అని విన్నాను...
లీడర్ అంటే రక్షకుడు కదా... మరి భక్షకుడయ్యాడెందుకు..?
ఏమో..ఏ జీవినైన తినొచ్చు, ప్రకృతిని ఇష్టమొచ్చినట్టు వాడుకోవచ్చు.. అంతే
నేను మానాన్నను, తనూ వాళ్ళ నాన్నను ఇలాంటి పిచ్చి ప్రశ్నలు అడగలేదు
అడిగివుంటే ఇప్పుడు ప్రపంచానికి ఈ దుస్థితి వచ్చి ఉండేది కాదు...


అందుకే!
ప్రేమ్
నీకు 'విషం' వుంటుంది.
అందుకే నువ్వంటే నాకు అసహ్యం!
నాకు తలలోనే ఉంటుంది.
అది నా ఆత్మరక్షణకు.
నీకు మాత్రం నిలువెల్ల ఉంటుందిగా
అందుకేనేమో ఈ 'కరోనాలు', 'కర్ఫ్యూలు'
ప్రేమ్


# డామిట్ కథ అడ్డం తిరిగింది

-రోహిణి






ష్!....
RB
ఇతనే సార్, నా కాబోయే భర్త! మా పెళ్ళికి మీరు తప్పక రావాలి!!
కంగ్రాజులేషన్స్! ఆవిడ మంచి వర్కరేమ్!!
టీ, కాఫీలు కూడా బాగా చేస్తుంది!
అప్పుడప్పుడు వాళ్ళింట్లో డిన్నర్ చేసాను! వంట బాగుంటుంది!
ఆ తర్వాత చెప్పకండి సార్! నాకు సిగ్గేస్తుంది!!
RB


జవాబు లేని ప్రశ్న
సకల శాస్త్రాలలో అవపోసాన పట్టిన ఒక గొప్ప పండితుడు అన్నీ రాజ్యాలలోని పండితులను ఓడిస్తూ విజయనగర సామ్రాజ్యానికి వస్తాడు.
విజయోస్తు మహారాజా! మీ సభలోని పండితులను ఒక్కో ప్రశ్న ఏ శాస్త్రం నుంచైనా వేయమనండి! నేను సమాధానం చెప్పగలను. లేనిచో నా నా ఓటమిని అంగీకరించెదను!
ఆ రోజు తెనాలి రామకృష్ణ కవి సభకు ఆలస్యంగా వచ్చాడు. సభలోని వారంతా తలలు దించి వున్నారు. విషయం తెలుసుకున్నాడు రామకృష్ణ.
ఈ సమస్యని నేను పరిష్కరించగలను ప్రభూ! కానీ ఏకాంతంగా ప్రశ్నించదానికి అనుమతినివ్వండి!
ఏకాంతంగా ప్రశ్నించిన తర్వాత... ఆ పండితుడు తలవంచుకుని వెళ్ళి పోయాడు.
శభాష్ రామకృష్ణా! ఈ భువనవిజయ కీర్తిని ఇనుమడింప జేసావు... ఇంతకీ ఈ సమస్యను ఎలా పరిష్కరించావు?
ఏమని ప్రశ్నిస్తే తమరు ఓటమి పాలవుతారో సెలవీయండని ప్రశ్నించాను ప్రభూ!

# ఇల్లు

శరత్‌బాబు



కొత్త ఇల్లు కడుతున్నావా
అయితే వాస్తు పాటించు
సింహ ద్వారం తూర్పు
వైపున వుండాలి
పూజ గదికి ఎదురుగా
టాల్ లెట్లు వుండకూడదు
ఈ శాస్త్రంలో బరువులు
వుండకూడదు! ఈ లిస్ట్
లోని సిద్ధాంతాలు అన్నీ
పాటించాలి
దీన్ని బట్టి నీకు
ఏమర్థమైంది
అన్ని సిద్ధాంతాలు పాటిస్తే
ఈ జన్మలో ఇల్లు కట్టలేనని!


శ్రీవారూ... నేను రేపు నోముకుందామనుకుంటున్నా. ఎందుకనేది అయిపోయాక చెపా... మారింట్లోనేడండి చెప్పినట్టు వినాలి... ఓకేనా..?
ఓకే
నోము
హ హ నిన్నలేని అందమేదో నిదురలేచెనెందుకో హ హ
ఓహో చాల్లెండి... ఈ రోజు నా నోము సంగతి మర్చిపోయారా..? ఆ కాళ్లిటు చాపండి దండం పెట్టుకోవాలి
ఇపుడు "ప్రాతఃకాలపాదపూజ" మీ కాళ్లు కడిగి నీళ్లు నెత్తిన జల్లుకోవాలన్న మాట
హహహ పతియే ప్రత్యక్ష దైవమూ దైవమూ హహహ
ఇపుడు "మధ్యాహ్న మన్మథ పూజ" అయిపోయింది నన్నాశీర్వదించండి...
దీర్ఘ సుమంగళీ భవ...
మీకెంతో ఇష్టమైన చికెన్ దమ్ బిర్యాని చేపల పులుసు, ఎగ్ కర్రీ చేశా తినండి
హహ వావ్ "నీ నోము భోజనంబు నిండెను నా మనంబు" హ హ హ
ఇప్పుడు "సాయంకాల సంతృప్తి పూజ" మందులోకి మటన్, చికెన్ తోపాటు మీకిష్టమైన ఉల్లిపకోడి
ఓహో కోడితోపాటు పకోడి... సూపర్... హహ "మొదటి పెగులో మజా మజా.... హహహ"
చివరగా "రాత్రి సర్వార్పణ పూజ" ఈ పాట పాడండి
హహ "ఎన్ని జన్మల పుణ్యాల ఫలమో నన్ను నువ్ చేరుకున్నావూ... హహ" ఆ.. ఇప్పుడు చెప్పు ఈ నోము చేస్తే ఏమౌతుంది..?
ఈ నోము నోచుకుంటే వచ్చే జన్మలోనైనా మంచి మొగుడొస్తాడటండి


ఈ దెబ్బలతో నా బొమ్మ యూ ట్యూబ్‌లో వైరల్ కావాల్సిందే!
అన్ని టీవీలకు చెప్పేశా!
వైరల్ వీరప్ప
రాంపా
మతి చెలిస్తున్నట్లే వుంది!
పోలీసు కర్రలు మీ వంటి రంగుని ఎర్రగా మారుస్తాయేమోనని అనుమానంగా వుందండీ!
మన కొడుకురా!
పిచ్చాసుపత్రి తర్వాత క్వారంటైన్లో పడేయాల్సిందే!
ఏడుపాపవే! మళ్ళీ వచ్చాడను కుందాం! పోతే పొయ్యాడను కుందాం!
మామయ్యా! నీ పోలీసు హోదాని ఎప్పుడేం అడగలేదు! మా ఆయన ఆచూకీ.....
వీణ్ణెవణ్ణో తీసుకొచ్చా రేంటి మామయ్యా!
అదేవిటో! నువ్వే నన్ను గుర్తు పట్టలే దేంటే!
లేకపోతే సోషల్ డిస్టెన్స్ తెలిసొస్తావదు!
ముందు ఈ శరీరాన్ని టబ్బులో పడేసి శానిటైజ్ చేయండి!
ఇదో, వైరల్ ఫీవర్! డోంట్ వర్రీ!


## మాస్టరు ప్లాను

—శంబంగి


ఓం సరస్వతి నమస్తుభ్యం..
ఈ రాత్రంతా చదువుతాడా ఏంటి ?!
చంటీ! చంటీ!! ఏమయిందిరా! ...ఇప్పుడే పడుకున్నావు ?!
అబ్బా!! డిస్టర్బ్ చేసావు మమ్మీ! ప్రింటింగ్ ఆగిపోయింది!
ప్రింటింగ్ ఏంటిరా పిచ్చి సన్నాసి !?
ఇది సీక్రెట్ మమ్మీ !! క్లాసు పుస్తకాలు ని తలగడలా పెట్టుకొని పడుకొంటే - పాఠాలన్నీ మెదడులో ప్రింటయి పోతాయుట! మా శీను గాడు చెప్పాడు.
ఆహా !!
నిన్ను ఫూల్ చేసి మా క్లాసులో ఫస్ట్ ర్యాంకు కొట్టేయాలని వాడి మాస్టరు ప్లాను! అర్థము చేసుకో!
—Sambangi



కరోనా లాక్‌డౌన్ కష్టాలు
కె.భాస్కర్
కార్టూనిస్టుల మహా సభ
రెండవ బహుమతి పొందిన వీర గారు రాగలరని మనవి
మీరెందుకు వచ్చారు
బహుమతి కోసం పిలిచారుగా
మేం పిలిచింది కార్టూనిస్టుని సాధు సన్యాసుల్ని కాదు
నేనే ఆ కార్టూనిస్టుని సార్!
అదేలా ఫోటో వేరేలా ఉంది
లాక్‌డౌన్‌లో సెలూన్లు లేక నా బొచ్చు ఇలా పెరిగిపోయి ఇలా తగలడింది.


బామ్మగారి బంగారపుటుంగరం
నిరంజన్
మా ఆయన కొని పెట్టిన బంగారపుటుంగరం కనిపించట్లేదు... నాయనో!
ఈ పనోళ్ళని నమ్మడానికి లేదు. ఇదే తీసిందేమో!!
వీడి చూపే దొంగాడిలా ఉంది. వీడేమన్నా...
కోడలు పిల్ల పోరు
కొత్త సెల్ ఫోనులా ఉంది వీడేమన్నా...
టెక్కులాడి.. ఎలా వెళుతుందో ఇదేమన్నా...
వీడేంది నవ్వుతున్నాడు కొంపదీసి...
ఎవ్వరూ బైటకెళ్ళడానికి వీలులేదు. నా ఉంగరం సంగతి తేలిందాకా...
పోలీసుల్ని పిలవండి! జాగిలాల్ని రప్పించండి!
లేకపోతే నేను ఉరేసుకు చచ్చిపోతా..
ఇదిగోనే అమ్మ ఉంగరం దొరికింది! దొంగాడెవరూ కాదు!!


డిట్టు-బిట్టు
ఏరా ఆన్లైన్లో ఆడ్డానికి రాలేదివాళ ?
మ అమ్మ టాబ్ లాగేసుకుందిరా! మొత్తం హోమ్వర్క్ చేస్తేగానీ ఇవ్వనంది
కొండలా వుంది, ఎప్పటికయ్యేనూ ! అస్సలు దయ లేదురా నామద
..... పోనీ ఇంటి పనులు చేస్తేనన్నా టాబ్ ఇస్తుందేమోనని చూశా......కాని.....
అనుకోకుండా... నేల తుడుస్తున్నప్పుడు జాడి పడింది
అనుకోకుండా... నీళ్ళు పోస్తున్నప్పుడు ఎక్కువ ధార పడి, పూలమొక్కలు వంగిపోయయి
అనుకోకుండా... కారు తుడుస్తున్నప్పుడు, ఒక పెద్ద గీత పడింది
ఇవన్నీచూసిన తరువాత.... టాబ్ మొత్తానికే ఇవ్వదేమో !
మా అమ్మ కూడా ఇలాగే చేస్తే నాక్కూడా టాబ్ గోవిందా. తొందరగా వెళ్ళి హోమ్వర్కు చేసేస్తా! బై.
!

# బుజ్జి హనుమా!







Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

హాస్యానందం చదవడానికి
అంత ఉవ్విళ్ళూరుతున్నారా?
అంత శ్రమ ఎందుకు?
చందాదారులుగా చేరండి!



సంవత్సరం చందా-రూ.300/-లు
2 సంవత్సరాలకి - రూ.500/-లు

మరిన్నీ వివరాలకై 9849630637 నంబరులో
సంప్రదించండి


Save Water
With Jaquar Taps
తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ
శుభాకాంక్షలు
Sambamurthy Enterprises
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548